# కగెర భూకంప ఉపశమనం కొరకు భారత్ యొక్క సహాయం

సెప్టెంబర్ 29, 2016

కగెర భూకంప ఉపశమనం కొరకు భారత ప్రభుత్వం టాంజానియా ప్రభుత్వానికి USD 2,50,000 మొత్తాన్ని అందచేసింది.  భారత హై కమీషనర్ Mr సందీప్ ఆర్య దీన్ని టాంజానియా అధ్యక్షుడు Mr జాన్ పి. మగుఫులి కు 27 సెప్టెంబర్ 2016 న దార్ ఎస్ సలాం లోని స్టేట్ హౌస్ లో అందచేసారు.  ఈ కార్యక్రమములో టాంజానియా ప్రధాన మంత్రి Mr కస్సిం కజలివ కూడా ఉన్నారు.  భారత సహాయాన్ని కొనియాడుతూ, ఇది రెండు దేశాల మధ్య ఉన్న సోదర సంబంధాలను ప్రతిబింబిస్తుందని అధ్యక్షుడు మగుఫులి అన్నారు మరియు భారత్ చూపిన సంఘీభావానికి మరియు ప్రభావిత ప్రజల ఉపశమనానికి ఇచ్చిన సహాయానికి తమ కృతజ్ఞతలు తెలియచేసారు.

హై కమీషనర్ చేత చదవబడిన భారత ప్రధాన మంత్రి Mr నరేంద్ర మోది సందేశములో, భూకంపం వలన జరిగిన ప్రాణ మరియు ఆస్తి నష్టం పై భారత ప్రభుత్వ మరియు ప్రజల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, టాంజానియా కూ భారత్ యొక్క సంఘీభావాన్ని మరియు ప్రభావిత కుటుంబాలకు ధైర్యం మరియు శాంతి అందేందుకు తమ ప్రార్ధనలను తెలియచేసారు.

న్యూ ఢిల్లీ

సెప్టెంబర్ 29, 2016